


# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,21 సెప్టెంబర్ 2025

8 పేజీలు


### స్వచ్ఛ ఆంధ్రతో రాష్ట్రంలో

## తగ్గిన సీజనల్ వ్యాధులు

**ఉర్దూ పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన మంత్రి పార్థసారథి**





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు గతం కన్నా తగ్గాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగాఉర్దూపాఠశాల ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే మొక్కలుపాటించిప్రతిజ్ఞచేయించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ వ్యాధులకు మూలం అపరిశుభ్రవాతావరణమన్నారు. ప్రజలంతా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపాటించకపోవడం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా 25 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధుల మూలంగా

- తరువాయి 2లో..

### పరిసరాల పరిశుభ్రతతోనే

## ఆరోగ్యకరమైన సమాజం

**డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు**





**ఉండి,మేజర్‌న్యూస్ :** స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని డిప్యూటీ స్పీకర్,ఉండిశాసనసభ్యులు కనుమూరిరఘురామకృష్ణంరాజు అన్నారు. శనివారం ఉండి గ్రామంలోని పెద్దవంతెన సెంటర్‌లో నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు రఘురామకృష్ణం రాజుకు ఘన స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పారిశుధ్యంపై ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. ప్రతిఇంట్లో పచ్చని మొక్కలునాటాలని,ఈవిషయాన్ని పిల్లలందరూ తమతల్లిదండ్రులకు

- తరువాయి 2లో..

### 24న సింఎం చంద్రబాబు

## పాలకొల్లు రాక

**హెలిపాడ్,కళ్యాణ వేదిక ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :**ఈ నెల 24న పాలకొల్లులో జరిగే రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారు. అందుకోసం బ్రాడీపేట బైపాస్ రోడ్ లో సిద్ధం చేస్తున్న హెలిపాడ్‌ను జిల్లా కలెక్టర్ శనివారం సందర్శించి, హెలిపాడ్ ప్రాంతం మ్యాప్‌ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.హెలిపాడ్ నిర్మాణం అత్యంత పకడ్బందీగా చేపట్టాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. భారికేడింగ్,ఐరన్‌మెస్ ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం

- తరువాయి 2లో..

# పవన్ ఎక్కడ?

**అని కూటమి ఎమ్మెల్యేలే ప్రశ్నిస్తున్నారు**

**సూపర్ సిక్స్ హిట్‌పై ఘాటుగా స్పందించిన మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**సూపర్ సిక్స్ పథకాలపై,వైద్య కళాశాలలపై కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారం సరైనది కాదంటూ మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఘాటుగా స్పందించారు.శనివారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కొట్టు సూపర్ సిక్స్ పథకాలు అద్భుతం అంటూ మాట్లాడుతున్న కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి మంత్రిగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు,

- తరువాయి 2లో..

### ఎంపీ చొరవతో ప్రభుత్వ ఆసుపత్రికి

## ఆధునిక వైద్య పరికరాలు





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అరకొర సౌకర్యాలు, వైద్య పరికరాల కొరతతో ఇబ్బంది పడుతున్న ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కొంత స్వాంతన చేకూరనుంది.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో రూ.1కోటి విలువైన వైద్య పరికరాలు సమకూరాయి. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)కిందగెయిల్ ఇండియా ద్వారా కోటిరూపాయలవిలువైన వైద్య పరికరాలు అందాయి. ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన అనస్థీషియా వర్క్‌స్టేషన్

- తరువాయి 2లో..

### జీలుగుమిల్లిలో అక్రమ

## ఎరువులు సీజ్

**యజమానులపై క్రిమినల్ కేసు నమోదు**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** అక్రమంగా ఎరువులను నిల్వచేసి విక్రయిస్తున్న యజమానులపై కేసు నమోదు చేసి ఎరువులను సీజ్ చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కే గంగాధర్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపినవివరాల ప్రకారంజిల్లా విజిలెన్సు, రెవిన్యూ వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా ఎరువులు షాపులను ఆకస్మికతనిఖీ చేయగా జీలుగుమిల్లి మండలంలోని జీలుగుమిల్లిలో విజయ ట్రేడర్స్, సాధు ట్రేడర్స్, స్వర్ణాంధ్ర ఎరువులడిపోల నందు తనిఖీ చేయగా విజయ ట్రేడర్స్ నందు ఎరువుల లైసెన్స్‌లేనందున రు.3,52,113 విలువ కలిగిన 3.631టన్నుల ఎరువులు వ్యత్యాసము గుర్తించి వాటిని సీజ్ చేసి షాపు యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు, అలాగే సాధు ట్రేడర్స్ నందు రు.1,89,410 విలువ కలిగిన 19.800 టన్నుల ఎరువులు వ్యత్యాసము గుర్తించి వాటిని సీజ్ చేసి షాపు యజమానిపై నిత్యావసరాల చట్టం 1955 ప్రకారం6(ఏ)కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈతనిఖీలో విజిలెన్స్ డి.ఎస్.పి సింగులూరి వెంకటేశ్వరరావు,విజిలెన్సు ఏవో. జి.మీరయ్య, విజిలెన్సు విజిలెన్సు ఎస్సై. సిహెచ్.రంజిత్ కుమార్,జీలుగుమిల్లి మండల వ్యవసాయ శాఖాధికారి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలోకుంటి పడిన విద్య - పట్టించుకోని అధికారులు

కుక్కునూరు,మేజర్‌న్యూస్: నాలుగు నెలలుగా టీచర్ల కొరత వేధిస్తుండంతో కుక్కునూరు మండలంలోని విద్యార్థుల విద్య కుంటుపడిందని ఏఐఎస్ ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి.శివ పేర్కొన్నారు.శనివారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో సారంగి. శౌర్య అధ్యక్షతన జరిగిన విదార్థుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తుండం తో విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారిందని తెలిపారు. మండలంలోని పలు పాఠశాలల్లో టీచర్ల పోస్టులను భర్తీ చేయకపోవడంతో విద్యార్థుల విద్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉందనిన్నారు.ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల నియామక ప్రక్రియ చేపట్టిన నేపథ్యంలో ముందుగా ఏజెన్సీ ప్రాంతమైన కుక్కునూరు మండలంలో ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా ఇక్కడికి టీచర్ల కొరత భర్తీ చేశాకే ఇతర ప్రాంతాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు. డీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వం వెబ్ ఆప్షన్ కల్పించడంతో వారు ఇతర ప్రాంతాలకు సెలెక్ట్ చేసుకునే అవకాశం ఉందని అలా జరిగితే మరలా కుక్కునూరు మండల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు.కాగా నాలుగు నెలలుగా పాఠశాలల్లో సరిపడా టీచర్ల లేక విద్యార్థులకు బోధన లేదని దీనిపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పలు పార్టీల నాయకులు ఇటీవల



నిరహార దీక్షలు చేసినా ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేదని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యా శాఖ దృష్టి పెట్టి టీచర్ల పోస్టులను భర్తీ చేసి,విద్యార్థులకు విద్య అందించాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కారం.దా రయ్య, కుక్కునూరు మండల సమితి కార్యదర్శి కొన్నే. లక్ష్మయ్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా.శ్యామల, జిల్లా సమితి సభ్యులు ఐతా. సురేష్ బాబు, కాంతి చైతన్య,ముజాఇత్, సాయికుమార్, ప్రేమ చరణ్, బన్నీ,లక్కీ,మణికంఠ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ ఎక్కడ?

**మొదటిపేజి తరువాయి**

రైతుల కష్టాలు, విద్యా వైద్య రంగం పట్ల వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని అన్నారు. జగన్ ప్రభుత్వం అర్హులైన విద్యార్థులకు అమ్మ ఒడి పథకాన్ని అమలు చేసిందని కూటమి దాని పేరు మార్చి తల్లికి వందనం పేరుతో 82 లక్షల మందికి ఇవ్వాల్సి 52 లక్షల మందికి మాత్రమే ఇచ్చి కోత విధించిందని ఆరోపించారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 7వేలు, 10 వేలు, 13 వేలు రూపాయల మాత్రమే అందించారని, దీనిపై ఏ విధమైన విచారణ జరగకపోవడంతో విద్యార్థులకు అన్యాయం జరిగిందని అన్నారు. ఎరువులు పరంగా గాని గిట్టుబాటు ధర పరంగా గాని కూటమి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని, ఎన్నికల హామీ అనుసరించే రైతులకు 40 వేలు చేరవలసి ఉండగా 5 వేలు మాత్రమే అందించి చేతులు దులుపుకుందని విమర్శించారు. వైద్య కళాశాలలో నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో పర్య వేక్షించేందుకు వెళ్తే వైయస్సార్సీపీ నాయకులను అడ్డుకున్నారు. పోలవరం, అమరావతి, మెడికల్ కళాశాలల నిర్మాణాలు చేస్తున్నామంటున్న మీరు అవి ఏ దశలో ఉన్నాయో తెలియదా జవాబు చెప్పాలన్నారు. కూటమి శాసనసభ్యులే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారని? ఎప్పుడు వస్తారని? అడుగుతున్నారని అసెంబ్లీలో టిడిపి శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ప్రస్తావించిన అంశాన్ని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో ఎక్కడ కొట్లాట జరిగినా అక్కడ జనసైనికులు ఉంటున్నారని కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. ఎవరైనా విమర్శిస్తే పిల్లలకు పాఠాలు చెప్పినట్లుగా కార్యకర్తలకు క్లాసులు చెప్పి పత్రికా సమావేశాలు నిర్వహిస్తున్నారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతింది. మీరు ఏదైనా అభివృద్ధి చేస్తే అదేదో ప్రజలకు చెప్పాలని కూటమిలోని ముగ్గురు నాయకులు మూడు విధాలుగా పత్రికా సమావేశాలు నిర్వహించటం మీరు ఏ పార్టీ ఐక్యతతో ఉన్నారో తెలియజేస్తుంది అంటూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్రి భాస్కరరావు, కాళ్ళ ధర్మరాజు, ముప్పిడి సంపత్ కుమార్, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

పెంటపాడు మండలం యానాలపల్లి గ్రామానికి చెందిన కవల రాంబాబు కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.42,205/- ల ఆర్థిక సహాయాన్ని శనివారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని, చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలని, ప్రజారోగ్యానికి ఇది అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధన ధనరాజు, పసుమర్తి రామ లక్ష్మణ్ పలువురు నాయకులు పాల్గొన్నారు

# వరిలో ఆశించే తెగుళ్లను రైతులు కనిపెట్టి నివారించాలి



**పెనుమంత్ర, మేజర్‌న్యూస్** :వరిలో ఆశించే తెగుళ్లను రైతులు కనిపెట్టి నివారించాలని మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానంసహాయ సంచాలకులు డాక్టర్ టి. శ్రీనివాస్ అన్నారు.శనివారం కాంపస్ లో జరిగిన రైతులు, అధికారులతో శిక్షణ, సందర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాడా.టి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం సార్వా వరి పంట పిలకలు కట్టే దశనుండి చిరుపొట్ట దశలో ఉన్నదని, ప్రస్తుతం ఈ పంటపైన అక్కడక్కడా ఆకు ముడుత, ఆకు నల్లి, బాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించినట్లుగా రైతులు తెలియజేస్తున్నారని, కావున ఈ చీడ పీడల నివారణపై రైతులను అప్రమత్తం చేయవలసిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉన్నదని తెలిపారు.వచ్చే దాళ్వాలో రైతుల విత్తన అవసరాలను కొంతవరకు తీర్చడానికి వీలుగా ఎంటియు 1121 ఫౌండేషన్ విత్తనం వచ్చే నవంబర్ కల్లా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

వీటితో పాటూ దాళ్వాకి అనువైన సన్న గింజ రకం ఎంటియు 1282 కూడా ఉండి కృషి విజ్ఞాన కేంద్రం లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సార్వాలో రైతులు ఎక్కువగా సాగుచేస్తున్న ఎంటియు 1318 రకం పంట కాలం పెరిగిపోకుండా ఉండటానికి సిఫారసుచేసిన 24 కిలోల నత్రజని ఎరువు మూడు దఫాలుగా కాక, రెండు దఫాలుగా వేసుకునేలా రైతులను ప్రోత్సహిం చాలని తెలిపారు.

జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గత ఆగష్టులో కురిసిన వర్షాలకు జిల్లాలో కేవలం 3500 ఎకరాలలో మాత్రమే 33శాతం కంటే ఎక్కువ నష్టం వాటిల్లందని, మిగిలిన ప్రాంతాల్లో ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. జిల్లాలో యనమదుర్రు, కాళ్ళ గ్రామాలలో ప్రయోగాత్మకంగా సాగుచేస్తున్న కెఎన్ఎం 12368 రకాన్ని వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి, వాటి పనితీరు శాస్త్రవేత్తలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమం తరువాత డా.ఎస్.దయాకర్, ప్రధాన శాస్త్రవేత్త (కీటక శాస్త్ర విభాగం) వారు కాబి వారి ప్లాంట్ వైజ్ ఆప్ ఉపయోగాల పై వ్యవసాయ దికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి డా.ఎం.వి.కృష్ణాజీ, ప్రధాన శాస్త్రవేత్త (విస్తరణ విభాగం) పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రతో రాష్ట్రంలో తగ్గిన సీజనల్ వ్యాధులు

**మొదటిపేజి తరువాయి**

ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాక, శారీరకంగా కూడా బలహీనులవుతారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధులు వచ్చిన తరవాత చికిత్స కన్నా వ్యాధులు రాకుండానివారణకు ఎక్కువ ప్రాధాన్యతనుఇస్తున్నదన్నారు. అందుకే రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలలో పరిశు భ్రతపై,అవగహన,చైతన్యం తీసుకు వస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపు మేరకు ప్రతీ నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంద్వారా గతజనవరి నెల నుండి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతీఒక్కరూ చేపడుతున్నా రని, మార్పు ఎప్పుడూ ఒక్కరోజుతోరాదని, ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంతో రాష్ట్రంలో ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు గతంలో కన్నా తక్కువగా నమోదయ్యాయని, ఇది ఒక మంచి శుభ పరిరణమన్నారు. పరిసరాల అపరిశుభ్రంగా, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతిఒక్కరూ శుభ్రం పాటిస్తే వ్యాధులు దరిచేరవన్నారు.నూజివీడు పట్టణంలో శానిటేషన్ కోసం త్వరలో యంత్రాలు కొనుగోలు చేసి మిషన్లతో వీధుల శుభ్రం చేస్తామన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థుల పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతలను మంత్రి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ బి.వినూత్న తహసీల్దార్ భద్రు,పాఠశాల విద్యార్థులు, స్థానిక ప్రముఖులు ,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం

**మొదటిపేజి తరువాయి**

చెప్పాలని సూచించారు. అనంతరం ఆయన స్థానికులతో కలిసి పరిసరాలను శుభ్రం చేసి,మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉండి జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజుఉండిమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు, ఉండి జనసేన పార్టీ అధ్యక్షుడు ఏఎంసి వైస్‌చైర్మన్ యడవల్లి వెంకటేశ్వరరావు, డిసివైస్‌చైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు,గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, ఉండి గ్రామ పార్టీ అధ్యక్షులు కాగిత బుజ్జి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తుగా శ్రీనివాస్ తోట రాముపోత్తూరి వెంకటేశ్వర రాజు,కల్లేపల్లి సతీష్ రాజు, తాగితేబుజ్జి, కన్నెగంటి రూత్,కళ కిన్నెర వెంకన్న, కరిమెరక శ్రీను, కరిమెరక సత్తిపండు, చెన్నంశెట్టి బాబి,మజ్జి కృష్ణ ప్రసాద్,కర్రి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 24న సిఎం చంద్రబాబు పాలకొల్లు రాక

**మొదటిపేజి తరువాయి**

రామచంద్ర గార్డెన్స్ వెనుక లేఔట్‌లో ఏర్పాటుచేస్తున్న కళ్యాణవేదిక ప్రాంతాన్ని, మ్యాప్‌ను పరిశీలించి అధికారులకు తగుసూచనలు చేశారు. ఈసందర్భంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, డిపిఓ ఎం.రామ్ నాథ్ రెడ్డి, తహసిల్దార్ వై.దుర్గాకిషోర్,ఆర్అండ్‌బి అధికారులు, ఉన్నారు.

## ఎంపీ చొరవతో ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునిక వైద్య పరికరాలు

**మొదటిపేజి తరువాయి**

పరికరాలు, కార్డియో టోకోగ్రఫీ మెషిన్లు, కంప్యూటెడ్ రేడియోగ్రఫీ సిస్టమ్ (ఎక్స్‌రే క్యాసెట్ రీడర్), హెమటాలజీ అనలైజర్ (ఓపెన్‌లూప్), హెమటాలజీ అనలైజర్ (ఓపెన్‌లూప్), ఐసీయూలైన్డ్ రిఫ్రిజిరేటర్లు కోరుతూ ఈఏడాది మార్చిలో గెయిల్ ఇండియా కు ఆసుపత్రి సూపరింటెండెంట్ పేరుతో లేఖ రాశారు.

సీఎస్ఆర్ కింద నిధులు కేటాయించి ఈ వైద్య పరికరాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఏలూరు ఎంపీపుట్టా మహేష్ కుమార్ కోరడంతో గెయిల్ ఇండియా సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించింది.తాజాగా శుక్రవారం రాత్రి వైద్య పరికరాలు ఆసుపత్రికి చేరాయి. వాటిని కొద్దిరోజుల్లోనే రోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆసుపత్రి వర్గాలు తెలియచేశాయి. దీనిపై హర్షం వ్యక్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఆసుపత్రి అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానని, భవిష్యత్తులో మరిన్ని వసతుల కల్పనకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

# సేవకు ప్రతిరూపం దాకారపు కృష్ణ



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** సేవకు ప్రతిరూపం రోటరీ పూర్వపు అసిస్టెంట్ గవర్నర్ దాకారపు కృష్ణ అని కాపు సంక్షేమ సంఘం కే 9 అధ్యక్షులు తొమ్మిదేళ్ళ శ్రీనివాసరావు అన్నారు. సమాజానికి అందించిన సేవలను గుర్తించి కృష్ణకు ఇటీవల ప్రముఖ మీడియా సంస్థ రాజ్ న్యూస్ (తెలుగు) బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు ఇచ్చి గౌరవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్‌చే అవార్డు అందుకున్న నేపథ్యంలో కృష్ణకు శనివారం కె.9 ఆధ్వర్యంలో సంస్థ గౌరవ అధ్యక్షుడిగా అభినందన, సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు రాజకీయ ప్రముఖులు, సేవా రంగం లో ముఖ్యులు పాల్గొని కృష్ణ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కె.9అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ కరోనా సమయంలో రొటేరియన్ గా కృష్ణ చేసిన సేవలను వివరించారు. మద్ది బ్యాంక్ , అడిట్ ఆఫీస్,తపస్ స్కూల్ ,కాలేజీ ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని కొనియాడారు. అవార్డు గ్రహీత,సన్మాన పురస్కారాన్ని స్వీకరించిన దాకరాపు కృష్ణ మాట్లాడుతూ అందరి సహకారంతో తాను ఈ కార్యక్రమాలు చేస్తున్నానని, భవిష్యత్తులో మరిన్ని సేవలు కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కార్యదర్శి శీలం కృష్ణంరాజు నిర్వహించగా టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు కె.9 గౌరవ సలహాదారుడు రావూరి కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ వలవల తాతాజీ, సొసైటీ మాజీ అధ్యక్షుడు గూడపాటి రాధాకృష్ణ ,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దాసరి శేషు, డైరెక్టర్ దాకారపు నరసింహమూర్తి, సీనియర్ ఆడిటర్ బండారు సత్యనారా యణ,వి.తమ్మారావు, కె ఎస్ శంకర్రావు, జీఎ ప్రసాద్,ఆకుల యేసు బాబు,సింగవరపు లక్ష్మి, కటారి వాసు, తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలో పంచామృత అభిషేకం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:**మండలంలోని గుర్వాయిగూడెంలో గల శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవాలయంలో శనివారం నిర్వహించు అభిషేక సేవలో భాగంగా ఆలయ ముఖమండపం పై స్వామివారి ఉత్సవ మూర్తికి అర్చక స్వాములు పంచామృత అభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానంకు వివిధ సేవల విరాళాల ద్వారా రూ.1,11,44లు సమకూరిందని ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఆర్వి చందన తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 9 గంటలకు హనుమాద్ హెూమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న బొబ్బిలి ఎమ్మెల్యే రంగారావు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయానికి బొబ్బిలి ఎమ్మెల్యే రంగారావు విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు. దేవాలయ ఈవో ఎన్వి సత్యనారాయణమూర్తి స్వామివారి జ్ఞాపికను అందించారు. ఈ క్రమంలో సూపరెంటెంట్ హయగ్రీవ చారి, ఆలయ సిబ్బంది, ఉన్నారు.

## జంగారెడ్డిగూడెంలో హరిత ఆంధ్ర ప్రదేశ్



జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ : జాంగారెడ్డిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వర్గాంధ్ర స్వర్ణాంధ్ర స్వచ్ఛందరలో భాగంగా హరిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ కే వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది.

స్థానిక పురపాలక సంఘ కార్యాలయం నుండి బోసు బొమ్మ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,మాజీ అధ్యక్షులు రావూరి కృష్ణ,టిడిపి నాయకులు పెనుమర్తి రామ్‌కుమార్,పరిమి సత్తిపండు,మహంకాళి రాంబాబు,తూటికుంట దుర్గారావు, సొసైటీ ప్రెసిడెంట్ మానికల నాగేశ్వరరావు, కంపా రాజేంద్ర,బొబ్బర రాజ్ పాల్,బుల్లి, గుమ్మడి ప్రసాద్,షేక్ నజీర్, బిజెపి బ్రహ్మాజీ, తూటికుంట రాము తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ ఆవరణలో మొక్కలు నాటారు.

# పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను ఆదుకోండి

### మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను మానవత్వంతో ఆదుకోవాలని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు కోరారు. మండలంలోని పూచికపాడు గ్రామానికి చెందిన పాలడుగుల చెన్నమ్మ, పచ్చిసాల వరలక్ష్మి ఇటీవల అశ్వరావుపేట మండలం చెన్నాపురం వద్ద వాగు దాటుతూ వరదలలో ఇద్దరు మహిళలు మృతి చెందారు. శనివారం తెల్లం బాలరాజు పూచికపాడులో చెన్నమ్మ, వరలక్ష్మి నివాసాలకు వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం తెల్లం బాలరాజు మాట్లాడుతూ దురదృష్టవశత్తు వరద ప్రమాదంలో చెన్నమ్మ, వరలక్ష్మి మృతి చెందడం బాధాకరమని అన్నారు. చెన్నమ్మ మృతదేహం లభించింది వరలక్ష్మీ మృతదేహం ఇంతవరకు లభించకపోవడంతో కుటుంబ సభ్యుల బాధ వర్ణనాతీతంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరువురు కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. వరలక్ష్మి మృతదేహం లభించకపోవడంతో ప్రభుత్వ పరంగా కొన్ని ప్రాథమిక అడ్డంకులు ఉన్నప్పటికీ మానవతా దృక్పథంతో ఇరి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని సౌకర్యాలను అందించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుతున్నట్లు బాలరాజు విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లం వసంతరావు, రాచన్నగూడెం, అంకన్నగూడెం సర్పంచ్ లు సున్నం వరలక్ష్మి, పైదా వెంకటేశ్వరరావు, సామిల్ భాష, విజయ్ కుమార్ రాజు, జంగా గణపతి, మడివి చిన్న రాముడు, పైదా శ్రీను, తాటి చిరంజీవి, వీరంకి మహా లక్ష్మయ్య, వీరంకి వెంకటేశ్వరరావు, సున్నం రవి, వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరం సొసైటీ ఛైర్మన్‌గా పాకలపాటి సత్య ప్రసాద్



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** మండలంలోని లక్కవరం పిఎసిఎస్ త్రిమెన్ కమిటీ ఛైర్మన్‌గా కట్టవ పొదలగూడెం టిడిపి సీనియర్ నాయకులు పాకలపాటి వీర వెంకట సత్య వర ప్రసాద్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సొసైటీ లో ఈయనతో పాటు డైరెక్టర్ లుగా ఆళ్ల బాల యేసు, కంభపు రాజేశ్వరిలను కూడా నియమించారు. లక్కవరం సొసైటీ ఛైర్మన్ గా సత్య ప్రసాద్ ను నియమించినందుకు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ను శనివారం మండల టిడిపి ప్రెసిడెంట్ సాయిల సత్య నారాయణ, ప్రధానకార్యదర్శి కుక్కల మాధవరావు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో మండలంలోని ఆరు సొసైటీలకు త్రిమెన్ కమిటీల నియామకం పూర్తయింది.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి రామ్మోహనరావు



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయానికి మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి రామ్మోహన్ రావు దంపతులు విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు. దేవాలయ ఏ ఈ ఓ రమణ రాజు స్వామివారి జ్ఞాపికను అందించారు. ఈ క్రమంలో సూపర్డెంట్ హయగ్రీవ చారి, ఆలయ సిబ్బంది, ఉన్నారు.

## బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత దాకారపు కృష్ణకు రోటరీ క్లబ్ సన్మానం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** తపస్ విద్యా సంస్థల అధినేత ప్రముఖ ఆడిటర్,రోటరీ పూర్వపు అసిస్టెంట్ దాకారపు కృష్ణ కు రాజ్ న్యూస్ తెలుగు బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డును బహుకరించారు. దాకారపు కృష్ణ ను విజయవాడలో జరిగిన అవార్డుల ప్రదాణోత్సవంలో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర కొండపల్లి శ్రీనివాస్ లచే అవార్డును స్వీకరించారు. మంత్రులతో పాటు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు, ప్రెస్ అకాడమి ఛైర్మన్ ఆలపాటి సురేష్,రాజ్ న్యూస్ సీఈవో లక్ష్మణరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత దాకారపు కృష్ణ ను శుక్రవారం రాత్రి జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్, ఆవిర్భావ దినోత్సవ రోటరీ చార్టర్ నైట్ వేడుకలు ప్రెసిడెంట్ పెనుమర్తి సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన సందర్భంగా క్లబ్ వారు ఘనంగా సన్మానించారు. దాకారపు కృష్ణ రోటేరియన్ తోపాటు విద్యా సేవ వ్యాపార రంగంలో రాణించి మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించటమే కాకుండా మంచి గుర్తింపు, అవార్డులు, సత్కారాలు పొందాలని కోరారు.

# జల, చర సముద్ర తీర ప్రాంత సమతుల్యతకు ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలి






**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రభుత్వ విప్ నాయకర్ పిలుపు**

**మొగల్తూరు, మేజర్‌న్యూస్ :**సెప్టెంబర్ 20న అంతర్జాతీయ తీరప్రాంత శుభ్రపరిచే దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ నందు బీచ్ క్లీనింగ్ క్యాంపెయిన్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, డ్వాక్రా, మెప్మా మహిళలు, పరిశ్రమంల ప్రతినిధులు, అధికారులు, తదితరులతో కలిసి బీచ్ క్లీనింగ్ నందు జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని ఉత్సాహపరిచారు. బీచ్ ప్రాంతాన్ని శుభ్రపరిచేందుకు పెద్ద ఎత్తున విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు పోటీ పడటంతో బీచ్ ప్రాంతం అంతా కోలహా లంగా పండుగ వాతావరణాన్ని తలపించింది. అందరూ చేయి చేయి కలిపి గోనెసంచెలు, మేదర బుట్టలలోనికి చెత్తను సేకరించి ట్రాక్టర్లలో డంప్ చేయడం విద్యార్థులకు పర్యావరణం పట్ల స్ఫూర్తిదాయకంగా నిలిచిందిఅనడంలో సందేహం లేదు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించడం ద్వారా కాలుష్య నియంత్రణకు ముందడుగు వేయడమే అన్నారు. మానవ మనుగుడికే ముప్పు వాటిల్లేల పర్యావరణాన్ని కొన్ని చర్యలు దెబ్బతిస్తున్నాయని,దీనికారణంగా అనేకమొక్కలు, జంతువులు అంతరించిపోతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు.క్లీనింగ్ కార్యక్రమం ఒక్కరోజుతో పరిమితం కాకుండా ప్రతిరోజు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చెత్త వేసి క్లీన్ చేయడం కన్నా ముందే తగిన జాగ్రత్తలు తీసుకుని నిర్దేశించిన ప్రాంతంలోనే చెత్తను ఉంచడం ద్వారా పర్యావరణానికి, పంచాయతీకి ఎంతో మేలు చేకూర్చిన వారం అవుతామని తెలిపారు. తద్వారా చెత్తను శుభ్రపరచడం, తరలించడానికి అయ్యే ఖర్చులు కూడా చాలా తగ్గుతాయని స్పష్టం చేశారు. సముద్ర గర్భం రత్నగర్భంగా అభివర్ణిస్తూ ఎన్నో ఖనిజ సంపదలకు నిలయంగా ఉంటుందని, ఇటువంటి సంపదను రసాయనాలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో తీవ్ర నష్టం కలిగిస్తున్నామన్నారు. తొలి అడుగు మనతోనే ప్రారంభించి సముద్రాలను కాపాడుకోవడంలో చేయి చేయి కలిపి ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే జిల్లాలో ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేసుకుంటున్నామని, దీనిలో భాగంగా నేను చెత్తను సేకరించడానికి ప్లాస్టిక్ బిన్ లకు బదులుగా మేదర తట్టలను, గోనే సంచులను వినియోగించడం జరిగిందన్నారు.మేదరతట్టలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి హితము చేకూర్చడంతోపాటు అంతరించిపోతున్న చేతివృత్తులకు ఊతం లభిస్తుందన్నారు. పర్యావం ణానికి అనుకూలమైన జీవనశైలిని అవలంబించడానికి జీవితంలో నీటిని, శక్తిని ఆదా చేయడానికి కృషి చేయాలన్నారు. అలాగే సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని మానివేయడం, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించడం, స్థిరమైన ఆహార అలవాట్లను ఆరోగ్యకరమైన జీవనశైలని అవలంబిం చాలని కలెక్టర్ పేర్కొన్నారు.

నా బీచ్‌ని కాపాడుకుంటానని, ఆరోగ్యకరమైన సముద్రం ఎంతో అవసరమని అర్థం చేసుకున్నానని, మహా సముద్రాన్ని కాలుష్యం, వ్యర్థాల నుండి రక్షించాలని అర్థం చేసుకున్నానని, పకృతితో సామరస్యంగా జీవించాలని " సేవా పర్వ్ – 2025 " ప్రతిజ్ఞను అందరితో చేయించారు. సముద్ర తీర ప్రాంత సంరక్షణపై ప్రసంగించిన విద్యార్థిని చిరంజీవి లిఖితను అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సముద్ర తీర ప్రాంతం శుభ్రపరచడంలో ఉత్సాహంగా పాల్గొన్న పాఠశాలలకు, కళాశాలలకు, వివిధ శాఖలకు సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా చివరిగా తీరానికి హరిత రక్షణ కవచం జీవకోటికి అభయ హస్తంగా నిలిచే తాటి వనాలను పెంచే సంకల్పంతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సముద్రం తీరం వెంబడి తాటి విత్తనాలను నాటారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, జిల్లా నోడల్ అధికారి భీమవరం డి ఎల్ డి ఓ వై.దోసి రెడ్డి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇ.వెంకటేశ్వర్లు, డిపిఓ ఎం.రామ్ నాథ్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, జిల్లా చేనేత అధికారి కె.అప్పారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డీఈవో ఇ.నారాయణ, జిల్లా టూరిజం అధికారి ఏ.వి అప్పారావు, నరసాపురం మున్సిపల్ కమిషనర్, ఎం.అంజయ్య, తహసిల్దార్, కె.రాజ్ కిషోర్, ఎంపీడీవో సి హెచ్ త్రిశూలపాని, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, మత్స్యకార సంక్షేమ సమితి ప్రతినిధులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థులు, ఎన్.సి.సి., ఎన్ఎస్ఎస్ క్యాడేట్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక కమిటీలు, లోకల్ బాడీస్, ప్రజా ప్రతినిధులు, జనసేన,టిడిపి,బిజెపి నాయకులు జనసైనికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన ట్రస్ట్‌కు ఒక లక్ష విరాళము



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** శ్రీ ఒక్కుళ మాత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు తణుకు గ్రామానికి చెందిన ఓలేటి నాగేంద్ర కృష్ణ దంపతులు 1లక్ష విరాళాన్ని ఆలయ సిబ్బందికి అందించారు. దాతకు ఆలయ అధికారి కేవీ దుర్గాప్రసాద్ విరాళ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**ద్వారక తిరుమల,మేజర్‌న్యూస్** మండలంలోని రాళ్ల కుంట గ్రామ పంచాయతీలో నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కృషితో గంట శేషగిరిరావు కి మంజూరు అయిన రూ 45786/– లు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాళ్ల కుంట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తానిగడప రామకృష్ణ, గ్రామ పార్టీ నాయకులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, ఈదర సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎల్బీచర్ల, వైయస్ పాలెం, సారవ తదితరగ్రామాల్లో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శనివారం పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. మొత్తం రూ.2,53,473/– విలువైన లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ఆకన చంద్రశేఖర్, గుబ్బల మారాజు,చాగంటి పార్థసారథి, దేసినీడి గంగాధర్, పోలిశెట్టి నళిని,అంబటి అరుణ, తోట అరుణ, కోప్పడి కృష్ణవేణి, కంచర్ల ఫణి నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

## మట్టి తొలగింపు పనులు పరిశీలించిన విప్ నాయకర్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎల్‌బి చర్ల గ్రామంలో ఎల్‌బి చర్ల – దర్భరేవు డ్రెయిన్‌లో మట్టి తొలగింపు (డీసిల్టింగ్) పనులను శనివా రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, "డ్రెయిన్‌లో మట్టి తొలగింపు పనులు పూర్తయిన తర్వాత గ్రామంలో నీటి నిల్వలు తగ్గి, వ్యవసాయానికి అవసరమైన నీరు సకాలంలో అందుతుందన్నారు. రైతులకు గణనీయమైన లాభం కలుగుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# సి ఎం సహాయ నిధి అందజేసిన విప్ నాయకర్, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి



**నరసాపురంరూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎల్బీచర్ల, వైయస్ పాలెం, సారవ తదితరగ్రామాల్లో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శనివారం పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. మొత్తం రూ.2,53,473 విలువైన లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ఆకన చంద్రశేఖర్, గుబ్బల మారాజు,చాగంటి పార్థసారథి, దేసినీడి గంగాధర్, పోలిశెట్టి నళిని,అంబటి అరుణ, తోట అరుణ, కోప్పడి కృష్ణవేణి, కంచర్ల ఫణి నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్



**నరసాపురం, మేజర్‌న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశములతో "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమములో భాగముగా ప్రతి నెల 3వ శనివారం ప్రతి డిపార్ట్మెంట్, వారి పరిధిలో ఉన్న అన్ని కార్యాలయ ముల లో శుభ్రతకి సంబంధించి ఆ నెలలో ప్రభుత్వము వారిచ్చిన కార్యక్రమము అమలు జరిపారు. మున్సిపల్ కమిషనర్ ఎమ్.అంజయ్య ఆద్వర్యంలో సెప్టెంబర్ నెల థీమ్ " గ్రీన్ ఏపి కార్యక్రమములో భాగముగా ఉదయం గం..7.00 లకు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం నందు మొక్కలు నాటారు. 14వ వార్డు, చిన్న మసీదు పరిసర ప్రాంతాలలోని గృహల వద్ద టెర్రస్‌గార్డెనింగ్,హోమ్ కంపోస్టింగ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం పురపాలక సంఘ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదగా గ్రీన్ ఏపి పర్యావరణ నిబందనలకు అనుగుణముగా పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమములో పురపాలక సంఘ కార్యాలయ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.తదుపరి పురపపాలక సంఘ కార్యాలయం మరియు అన్నీ గ్రామ సచివాలయ ములలో గల ప్రింటర్లు, ఫైల్ రాక్‌లు దుమ్ము దులపడం, శుభ్రపరచడం ఫైళ్లను క్రమ పద్ధతిలో అమర్చడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.కమిషనర్ 20 మంది పబ్లిక్ హెల్త్ వర్కర్లతో పేరుపాలెం బీచ్ నందుజిల్లా కలెక్టర్ వారి అద్యక్షతన నిర్వహించిన బీచ్ క్లీనింగ్ డే కార్యక్రమములో పాల్గొన్నారు.

# ప్రకృతిని ప్రేమించే వారిగా యువత ముందుకు అడుగులు వెయ్యాలి





## నిరంతర ప్రక్రియ ద్వారానే సత్ఫలితాలు
## జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి

**లింగపాలెం,మేజర్‌న్యూస్:** లింగపాలెంలో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గా గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమములో అంగన్వాడి సెంటరు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చెత్త నుండి సంపద తయారీ కేంద్రం,కిచెన్ గార్డెన్స్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో కలసి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మొక్కలను నాటారు. పిల్లలతో కొంత సేపు గడిపి విద్యాబుద్ధులు నేర్పించారు.జిల్లా కలెక్టరు పేరు మీద గతంలో ఒక మొక్క నాటాము అని సిబ్బంది చెప్పగా జిల్లా కలెక్టరు ఆ మొక్కను చూసి సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. విద్యార్థిని, విద్యార్థులు చేత స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను జిల్లా చేయించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పూజ్య బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమం ద్వారా ఐదుగురు శానిటేషన్ సిబ్బందికి సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మహిళ ప్రతి ఇంట తనకున్న కొద్దిపాటి స్థలంలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవాలని, దీనివల్ల కుటుంబానికి కొంత ఆసరా కలుగుతుందన్నారు. ఇందుకు డిఆర్డిఏ ద్వారా అవసరం అయితే బ్యాంకులు నుండి రుణాలు మంజూరు చేస్తామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుని భావితరాలు వారికి ఆరోగ్యకరమైన, ఆనందకరమైన వాతావరణం అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్నామని తెలిపారు.ప్రతినెల ఒక థీమ్‌తో నిర్వహిస్తు న్నామన్నారు. ప్రస్తుతం విరివిగా వాడుతున్న ప్లాస్టిక్‌ను దశలవారీగా నిషేధించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. పారిశుధ్యాన్ని మెరుగు పరచడంలో క్లాప్ మిత్రాలు పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బందిని అభినందించారు. చెత్తతో భూమి, వాయువు, జలాలు కాలుష్యం కాకుండా ప్రజలు, పర్యావరణాన్ని కాపాడు కోవాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ముందుకు అడుగులు వెయ్యాలన్నారు. ప్రకృతికి ఎలాంటి హానిలేని శ్రేయస్కరమైన గుడ్డ సంచులు, స్టీల్, కాగితపు గ్లాసులనే వాడాలన్నారు. ప్రకృతిని ప్రేమించే వారిగా నేటి విద్యార్థులు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబీబ్ భాషా, జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ, డియల్డివో పి.వెంకటరత్నం, తహశీల్దారు యండి.నజీముల్లాషా, యంపి డివో కె.వాణీ, మండల అధికారులు, గ్రామ సచివాలయం, అంగన్వాడి, చెత్త నుండి సంపద తయారీ కేంద్ర సిబ్బంది, గ్రామ రైతులు, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రలో మెగా మెడికల్ క్యాంప్




**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారామపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం (యన్ యస్ యస్) ఆధ్వర్యంలో, బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగం సహకారంతో "మెగా మెడికల్ క్యాంప్ శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమం మానిపాల్ మొబైల్ స్కానింగ్ వాన్,విష్ణు డెంటల్,హర్షా లాబ్స్ సహకారంతో జరిగింది. క్యాంప్‌లో 31 రకాల రక్తపరీక్షలు విలువ రూ.1,200, రూ.3500 విలువ గల క్యాన్సర్ స్కానింగ్ ను 300 మందికి పూర్తిగా ఉచితంగా చేశారు.క్యాంప్ ద్వారా విద్యార్థులు,స్థానికులు వైద్య సౌకర్యాలను పొందడమే కాకుండా, ఆరోగ్య సంబంధిత అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమం ద్వారా సేవా భావన,సామాజిక బాధ్యత ప్రజలకు సహాయం చేయాలనే దృక్పథంని ఎన్ఎస్ఎస్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి.సత్యనారాయణ, కోశాధికారి వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ గోపీచంద్ , ఎస్ %డ% హెచ్ విభాగాధిపతి డాక్టర్ వి. స్వామినాథం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ విస్సా మాణిక్యాలరావు, ఎమ్.వి.కృష్ణ మోహన్, వివిధ విభాగాధిపతులు ,టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ , జాతీయ సేవ పథకం వాలంటీర్స్ కళాశాల మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా సామాగ్రి పంపిణీ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మండలంలో కాపవరం గ్రామపంచాయతీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు కాపవరం నెంబర్ 2 స్కూలుకు రాయపూడి భవానీ ప్రసాద్ ప్రోత్సాహంతోపాలకొల్లు వాస్తవ్యులు గాదె సుబ్బారావు సౌజన్యంతో విద్యార్థులకు విద్యా సామాగ్రి కిడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ గతంలో ఈ స్కూల్ అవసరాల నిమిత్తం గ్యాస్ స్టవ్ పంపిణీ చేసామనీ. అలాగే విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ప్రతి విద్యార్థికి స్లేట్. ఎరేజర్. స్కేల్. నోట్ బుక్స్. క్రయాన్స్.కాపీ పుస్తకాలు. మొదలగు విద్యా సామగ్రి అంద చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ వాడపల్లి జ్యోతి . ఎస్ఎంసి సభ్యులు. గ్రామస్తులు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని వి. బేబీ సరోజ సహోపాధ్యాయిని వి.పద్మావతి పాల్గొన్నారు. అలాగే పేరెంట్స్ కమిటీ కూర్చోనుటకు త్వరలో 10 కుర్చీలు బహుమతి చేస్తారని చెప్పారు,

# మేడ్ యునైటెడ్ ఆసుపత్రిలో అరుదైన వైద్యం



**ప్రాణాపాయం నుండి వృద్ధుడిని కాపాడిన డాక్టర్లు**

**పాలకొల్లు, మేజర్‌న్యూస్ :** మేడ్ యునైటెడ్ ఆసుపత్రిలో శుక్రవారం 65 సంవత్సరాలు వయసుగల వృద్ధుడు గుండె నొప్పితో ఆసుపత్రికి వచ్చారు. ఆయననుడాక్టర్లు ప్రాణాపాయము నుండి కాపాడారు.వెంటనే యాంజియోగ్రామ్ చేసి చూస్తే కొంచెం రక్తం గడ్డ కట్టి ఉంది ఇంజక్షన్‌తో దాన్ని దానిని కరిగించడం జరిగిందని ప్రముఖ గుండె వైద్య నిపుణులు హృదయమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రికి రావడం కొంచెం ఆలస్యమై ఉండుంటే ఆయనకు హార్ట్ ఎటాక్ వచ్చుండేది. పాలకొల్లు మేడ్ యునైటెడ్ హాస్పిటల్‌లో ఫస్ట్ టైం క్యాత్ ల్యాబ్ ఉండటం అంతేకాకుండా పట్టణంలో 24 గంటలు గుండె సంబంధిత వైద్యులు ఉండటంతో రోగికి ఎంతో మేలు జరిగిందని వారన్నారు. రోగి పరిస్థితి నిలకడగా ఉందని వారు తెలిపారు. పాలకొల్లులో పట్టణంలో అధినాతనమైన క్యాత్ లాబ్ ఉండటం ఉండడం వల్ల పేషెంట్‌ని టైంకి తీసుకురావడం వల్ల ఎటువంటి ప్రాణాపాయ స్థితి లేకుండా త్వరితగతిన వైద్య సేవలు చేసి చాలా తక్కువ ఖర్చుతో స్టంట్ గాని బైపాస్ సర్జరీ కానీ అవసరం లేకుండా పేషెంట్‌ని తక్కువ సమయములో కాపాడుకోగలిగాము కార్డియాలజిస్ట్ డాక్టర్ హృదయమోహన్ వారి బృందం ఎంతో విజయవంతంగా ఈ ప్రక్రియను పూర్తి చేశారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పిల్లలకు వైద్య పరీక్షలు



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని వేములదీవి వెస్ట్ సచివాలయం నందు ఐసిడిఎస్ మొగల్తూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ ఒడుగు ఏసుబాబు అధ్యక్షత వహించారు. తల్లి ఆడపిల్ల పేరుతో మొక్కను నాటారు. ఐసీడీస్ సూపర్వైజర్సి హెచ్ దుర్గ భవాని పురుషులతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు, అప్స్ నందు డిజిటలికరణ నిర్వహించడం జరిగింది. తూర్పుతాళ్లు పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ ఏ చిరంజీవి తల్లులకు, కిషోరి బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

## డాక్టర్ కర్రి మురళీ శ్రీనివాసరెడ్డికి మనం ఫౌండేషన్ నుండి అంతర్జాతీయ అవార్డు



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : మండలంలోని నెగ్గిపూడి మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ సంస్థ అధ్యక్షులు, స్థానిక వ్యవసాయ పరిశోధనా స్థానం ఉద్యోగిడాక్టర్. కర్రి మురళీ శ్రీనివాసరెడ్డి సామాజిక సేవలకు గుర్తింపుగా మనం ఫౌండేషన్ నుండి అంతర్జాతీయ అవార్డు లభించింది.మనం ఫౌండేషన్, వ్యవస్థాపక చైర్మన్ కె. చక్రవర్తి ఆధ్వర్యంలో దేశ ప్రధాని మోది జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, జన్మదిన వేడుకలను ప్రొద్దుటూరులో నిర్వహించి. నెగ్గిపూడి గ్రామానికి చెందిన మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్. అధ్యక్షులు డా. కర్రి మురళి శ్రీనివాస్ రెడ్డికి పీఎం విజన్ ఆఫ్ భారత్ అవార్డు -2025 గాను సోషల్ మీడియా ద్వారా శ్రీనివాస రెడ్డికి సర్టిఫికెట్‌ను అందజేశారు. శ్రీనివాస రెడ్డికి. జాతీయ అవార్డు రావడం పట్ల. సంస్థ వ్యవస్థాపకులు డా.సాక రాజు.ఉపాధ్యక్షులు డా.నక్కా నరేష్ కుమార్. బంధుమిత్రులు. అభిమానులుహర్షం వ్యక్తం చేశారు.

## పెద్ద పెద్ద గోతుల మయంగా జుత్తిగ - పెనుమంట్ర రహదారి




పెనుమంట్ర, మేజర్ న్యూస్ : జుత్తిగ గ్రామం నుండి పెనుమంట్ర గ్రామం వరకు ఉన్న జిల్లా పరిషత్ రహదారి పెద్దపెద్ద గోతులతో రోడ్డు పూర్తిగా పాడైపోయిందని జుత్తిగలోని సి.పిఎం.శాఖ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఈ మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ రోడ్డును వెంటనే జిల్లా పరిషత్ ప్రజా ప్రతినిధులు, అధికారులు జోక్యం చేసుకొని తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ జుత్తిగ గ్రామ శాఖ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ జుత్తిగ నుండి పెనుమంట్ర వరకు నిత్యం రాకపోకలు ఈ రోడ్డు మాకు దిక్కు అన్నారు. ఈ రోడ్డు బాగా పాడైపోయిన కారణంగా రాత్రి సమయంలో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తమ ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు నిర్మాణం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సి పి ఎం. జిల్లా కార్యదర్శి కేతా గోపాలన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కర్రి సోమిరెడ్డి . సభ్యులు సుబ్బారావు. వెంకట్రావు . వెంకటేశ్వరరావు. పి వెంకన్న పి సత్యనారాయణ కె సుబ్బారావు జె వెంకటేశరవు బి రాము బి దానేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములకు రక్షణ ఏది?

## దళిత కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేస్తే సహించేదే లేదు

– మాల మహాసేన రవికుమార్ హెచ్చరిక



**కలిదిండి/కైకలూరు, మేజర్‌న్యూస్:** దళిత భూములకు రక్షణ లేకుండా పోయింది. కలిదిండి మండలం కాళ్ల పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఆరు తెగల పాడు గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన పల్లెం నాగ స్వామి, పల్లెం ధర్మారావు వీరు రెక్క ఆడితేనే గాని డొక్కాడని నిరుపేద దళిత కుటుంబానికి చెందినవారు. ఇరు కుటుంబాలకు చెందిన ఎకరం 40 సెంట్లు భూమి ఉన్నది, గత 70 సంవత్సరాల క్రితం ప్రభుత్వం డి. ఫారం పట్టా మంజూరు చేసింది. సదరు భూమిలో రెండు కుటుంబాలకి చెందిన వ్యక్తులు ప్రభుత్వానికి భూమిశిస్తులు కడుతూ చేపలు సాగు చేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. కలిదిండి తాసిల్దార్ హుటాహుటిన మట్టి ట్రాక్టర్లతో చొరబడి దళిత రైతు కుటుంబాలని భయభ్రాంతులకు గురి చేశారు. ముందస్తు ఎలాంటి నోటీసు జారీ చేయకుండా ఆరు తెగల పాడు గ్రామానికి స్మశాన వాటిక కోసం మట్టి పూడిక దారుణమని రైతులు ఆందోళన చేపట్టారు. దళితులకు అన్యాయం చేస్తూ భూముల్ని బలవంతంగా లాకుంటే సహించేదే లేదని గ్రామస్తులు మట్టి ట్రాక్టర్లను అడ్డుకొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలగా రవి కుమార్ ఆందోళన చేస్తున్న దళిత రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తాసిల్దారుగా తాసిల్దార్ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పేద రైతులు భూముల్ని లాక్కోవడం ఎవరి ఆనందం కోసం ఎవరి సంతోషం కోసం ఈ విధంగా చేయటం దురదృష్టకరమని అన్నారు. ఇదే గ్రామానికి సంబంధించి ప్రభుత్వ భూములు చాలానే ఉన్నవి వాటి జోలికి వెళ్లకుండా దళితుల భూమి మీకు కావలసి వచ్చిందా అని ప్రశ్నించారు. కైకలూరు నియోజకవర్గంలో దళిత కుటుంబాలపై దాడులు జరుగుతు న్నాయి దళితులను ఉక్కు పాదంతో అణిచివేయాలని ఈ విధమైన చర్యలకు పూనుకోవటం దారుణమని ఈ విషయాన్ని ప్రజా సంఘాలన్నీ కూడా ఖండించాలని కోరారు.

## దానగూడెం దళిత కుటుంబాలకి నిత్యవసర సరుకులు పంపిణీ



**కైకలూరు,మేజర్‌న్యూస్:** ఇటీవల దాన గూడెం దళితులపై జరిగిన దాడికి చింతిస్తూ వారికి సంఘీభావం తెలియజేయడం కోసం ప్రకాశం జిల్లా త్రిపురాంతక మండలం, పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం నుండి దళిత సంఘాల నాయకులు దానగుడెం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలని పరామర్శించారు. వారికి సంఘీభావం తెలుపుతూ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారతదే శంలో స్వతంత్రం ఉంది. కానీ దళితులకు ఇంకా స్వతంత్రం రాలేదేమో అనిపిస్తుందన్నారు. దళితులపై రాజకీయ కుట్రలు అగ్రవర్ణాల దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. రెక్కల కష్టంతో బతికే దళిత బిడ్డలు భయభ్రాంతులకు లోన య్యి మంచాన పడిన పరిస్థితి ఇక్కడ కనిపిస్తుంది. ఈ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ ఇకనుండి దళిత జాతులపై దాడులు గాని అవమానాలు గాని ఆపకపోతే దళిత సంఘాలన్నీ ఏకమై అమరావతి నడిబొడ్డున గట్టి యుద్ధమే చేస్తామని హెచ్చరించారు. మాజీ గ్రామ సర్పంచ్ మేరీ నవరత్నకుమారి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి దళిత నాయకులు దాన గూడెం రావటం బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించినందుకు వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉంటూ జీవనం సాగిస్తారని ఇలాంటి సంఘటన జరగటం దురదృష్టకరమని ఇకనుండి అందరూ ఐక్యమత్యంతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరి బ్రహ్మం, లూథర్ బాబు, పిడుగు విజయ్, గొట్టుముక్కల కాంతారావు, బందుల పాటి చిన్న వెంకటస్వామి, గొట్టుముక్కల మోహన్, రాజా, గ్రామస్తులు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాబ్జికి పుత్రవియోగం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ప్రముఖ వైద్యులు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి (బాబ్జి) కుమారుడు గుండెపోటుతో మరణించారు, డాక్టర్ అంజన్ (52) శనివారం ఉదయం గుండెపోటు రావడంతో న్యూ లైఫ్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు, మృతునికి భార్య కుమారుడు ఇరువురు కుమార్తెలు ఉన్నారు,

## ధైర్యమే భవిష్యత్తుకు పునాది



**కైకలూరు, మేజర్‌న్యూస్:** స్థానిక కైకలూరులోని జాగృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులకు ప్రత్యేకమైన వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనో వైద్య నిపుణులు ప్రేరణాత్మక వక్త నాగేశ్వరరావు పాల్గొని, విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, జీవన విలువలు, నైపుణ్యాలపై లోతైన సందేశాన్ని అందించారు. మన విలువ మనమే గుర్తించుకోవాలి" అని ప్రేరేపించారు. ధైర్యమే భవిష్యత్తుకు వంతెన అని లక్ష్యం లేని జీవితం దిశ లేని ఓడతో సమానం అన్నారు. తల్లిదండ్రుల ప్రేమ కంటే పవిత్రమైనది లేదు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవం విద్యార్థి మొదటి కర్తవ్యం అని భావోద్వేగంగా వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో కొత్త ఆలోచ నలకు వెలుగునిచ్చి, వారి జీవన యాత్రకు మార్గదర్శక దీపంలా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని కార్యదర్శి జయ కిషోర్ బాబు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృంద నిర్వహించారు.

## ఆర్డీవోకి వినతి పత్రం అందజేసిన గ్రామ సేవకులు



**నర్సాపురం, మేజర్ న్యూస్:** గ్రామ సేవకులకు పదోన్నతులు కల్పిం చాలని, అటెండర్‌గా అవ కాశం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పిం చాలని తదితర డిమా ండ్లతో రెండు రోజుల పాటు తాసిల్దార్ కార్యాల యం దగ్గర నిరసన తెలిపారు. శనివారం ఆర్డీవో దాసి రాజుకు వినతి పత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో బుంగ గణేష్, జిల్లా ప్రెసిడెంట్ మోటూరి మోసే, డివిజన్ అధ్యక్షులు రాపాక ప్రసాద్రావు, మండలఅధ్యక్షులు యల్లామకృష్ణ, ఉపాధ్యక్షులు నీలం సుబ్బలక్ష్మి, కోశాధికారి పొన్నపల్లి వంశీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## వడాలిలో పారిశుద్ధ్య పరిరక్షణ చర్యలు





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పారిశుద్ధ్య పరిరక్షణ , పర్యావరణ స్థిరత్వం లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వడాలిలో చెత్త నుండి సంపద కేంద్రంలో మొక్కలు నాటారు. పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసిం హారావు , పంచాయతీ కార్యదర్శి వై శ్యాంసుందర్ , గ్రామ పార్టీ అధ్యక్షులు నక్క అప్పారావు, కార్యదర్శులు జోగి సుబ్రహ్మణ్యం , గొర్రెల అర్జునరావు , యూనిట్ ఇన్చార్జ్ వీరమల్లు శేషు , మహిళా సంరక్షణ కార్యదర్శి బి ప్రమీలఎస్తేరురాణి, వివిఎ జి సంధ్య , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డైమండ్స్ లయన్స్ క్లబ్ అంతర్జాతీయ ఆధ్వర్యంలో శాంతి దినోత్సవం






తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాంతి దినోత్సవం జరిపారు. లయన్ ఇంద్రవాణి ఆధ్వర్య లో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శాంతి ప్రతిజ్ఞ జరిపారు. ముఖ్య అతిథులుగా పేరిచర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు నన్నయ్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ లయన్ సంగాని పుత్రయ్య, లయన్ లక్ష్మిప్రియాంకలు పాల్గొన్నారు. లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ శాంతి దినోత్సవం ఐక్యరాజ్య సమితి దేశాలన్నీ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21వ తేదీన జరుపుకు ంటాయి. అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదర భావాల సాధన కోసం ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని నిర్వహి స్తుంది. ఎటువంటి అల్లర్లు, ఘర్షణలు లేకుండా శాంతియుత జీవనానికి ప్రస్తుత సమాజం మొగ్గు చూపు తుంది. లయన్ పుత్రయ్య మాట్లా డుతూ శాంతి దినోత్సవం రోజు ప్రపంచ శాంతి కోసం అంతర్జాతీయ స్థాయిలో అనేక సమావేశాలు జరుపు తారు. వ్యక్తులు, సంస్థలు దేశాలు ప్రపంచశాంతి కోసం తమ వంతు ప్రయత్నాలు, ఆచరణీయ కార్యక్రమాలు, నిర్వహిం చడం కోసం ఈరోజు ఐక్యరాజ్య సమితిలో సభ్యులుగా ఉన్న దేశాలన్నీ ఈ ప్రపంచ శాంతి దినోత్సవాన్ని సెప్టెంబర్ 21న జరుపుకుంటారని అన్నారు. తొలి ప్రపంచ శాంతి దినాన్ని 1982 సెప్టెంబర్‌లో నిర్వహించారు. 2002 సంవత్స రంలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ 21వ తేదీని అంతర్జా తీయ శాంతి దినోత్సవం నిర్వహణకు శాశ్వత తేదీగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు స్కూల్ సిబ్బంది సుబ్బలక్ష్మి, రామకృష్ణ, రత్నకుమారి,శశికళ కృష్ణమరాజు, కారుణ్య డి.సరస్వతి పాల్గొన్నారు.

## కోమర్రు మాజీ సర్పంచ్ కొల్లి వెంకట సత్యనారాయణ ఆకస్మిక మృతి





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి మండలం కోమర్రు గ్రామ మాజీ సర్పంచ్ కొల్లి వెంకట సత్యనారాయణ (60) ఆకస్మికమృతి చెందారు. భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కోమర్రు గ్రామానికి ఒకసారి సర్పంచిగా , మరో మారు ఉపసర్పంచిగా పనిచేశారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో కొంతకాలంగా చికిత్స పొందుతూ మరణించారు. ఇతను మరణ వార్త విన్న ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , వైసీపీ నాయకులు దూలం వినయ్ కుమార్ పలువురు కార్యకర్తలు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆక్వా సాగు రైతుగా మండలములో సత్యనారాయణ సుపరిచితులు.

# శతాధిక ఆదివాసీ నేత చదల జానకి రామారావుకు ఘన నివాళులు




**నందిగామ/ఏలూరు,మేజర్ న్యూస్ :** శతాధిక ఆదివాసి నాయకులు చదల జానకి రామారావు సంతాప సభ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం నందిగామలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వర ప్రసాద్ మాట్లాడుతూ మద్రాస్ ప్రెసిడెన్సీలో ఎస్టీలు వెనుకబడిన తరగతుల జాబితాలో ఉన్నారని, వారిని ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఆనాటి ప్రముఖ ఆదివాసి నాయకులతో కలిసి జానకి రామారావు ఎనలేని కృషి చేశారన్నారు.సంచార జాతులుగా,అర్ధ సంచార జాతులుగా ఎస్టీలు ఆనాడు జీవనం కొనసాగిస్తున్న సందర్భంలో రంగస్థలం ద్వారా , జానపద కళల ద్వారా, బుర్రకదల ద్వారా వారిని చైతన్యవంతం చేయడంలో దేవరకొండ హనుమంతరావు , తిరువీధుల సాంబయ్య , వడిత్య గోపాలరావు నాయక్, చెంచు వెంకటేశ్వర్లు, పాలపర్తి వీరయ్య, పొన్న సత్యనారాయణ, పొన్న కోటేశ్వరరావు, రామేశ్వరం కోటయ్య, వెన్నెల కంటి రాఘవయ్య, మాజీ రాష్ట్రపతి వి.వి.గిరి , తదితరులతో కలిసి జానకి రామారావు చేసిన పోరాటాలు నేటి తరాలు మరిచిపో కూడదని డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు అన్నారు.

ఆదివాసి నాయకులు దేవరకొండ శంకర్రావు మాట్లాడుతూ జానకి రామారావు సమాజానికి అందించిన సేవలను ఆనాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయని , వాల్మీకి, ఏకలవ్య, దళిత రత్న వంటి అనేక పురస్కారాలతో గౌరవించాయని తెలిపారు.ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కంప శ్రీనివాసరావు మాట్లాడుతూ అలనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గుర్తించి వారు పుట్టి పెరిగిన ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎస్టీ ప్రాంతానికి చదల జానకి రామారావు కాలనీ అని నామకరణ చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు , విబిన్న గిరిజన సంఘాల నాయకులు, బొజ్జగాని పద్మావతి, మురళీ కృష్ణ,చదల శ్రీనివాసరావు, మొగిలి ఆంజనేయులు, చదల ఆంజనేయులు, జమలయ్య , నాగలక్ష్మి, పొన్న రామ్మోహన్, గెరక శ్రీనివాసరావు, రాజకుమార్, వెంకటేశ్వరరావు, మోహన్ రావు, సీతా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన ప.గో.జిల్లా ఏర్పాటుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి

**ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలి**
**జిల్లా కలెక్టర్ నాగరాణి**



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు ఆదిత్య కాలనీ యుహెచ్సి ఎదురుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మొక్కలకు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన పరిసరాలను ఏర్పాటు చేసి, తద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేసేందుకు ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతీనెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పరిసరాలను పరిశుభ్రం చేయడం, కాలువలను శుభ్రం చేయడం, మొక్కలను నాటడం తదితర పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రత ఎంతో ముఖ్యమని అన్నారు. వ్యాధులు సోకకముందే వాటిని నివారించడం ఎంతో ముఖ్యం అన్నారు. ప్రజలంతా తమ ఇంటితోపాటు, పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మొక్కలు నాటడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. స్థలం లేని ప్రాంతాలలో టెర్రస్ గార్డెన్ ను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు,మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, తాహసిల్దార్ వై.దుర్గా కిషోర్,ఆర్ పిలు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జల,చర ప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి








**సముద్ర తీర ప్రాంతం పరిశుభ్రంగా ఉంచుదాం**
**జిల్లా కలెక్టర్ నాగరాణి, విప్ నాయకర్**

**మొగల్తూరు,మేజర్న్యూస్:** అంతర్జాతీయ తీరప్రాంత శుభ్రపరిచే దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ నందు క్లీనింగ్ క్యాంపెయిన్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, విద్యార్థులు,వివిధ స్వచ్ఛంద సంస్థలు,డ్వాక్రా,మెప్మా మహిళలు,పరిశ్రమల ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు. బీచ్ ప్రాంతాన్ని శుభ్రపరిచేందుకు పెద్ద ఎత్తున విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు పోటీ పడటంతో ప్రాంతం అంతా కోలహాలంగా పండుగ వాతావరణాన్ని తలపించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించడం ద్వారా కాలుష్య నియంత్రణకు ముందడుగు వేయడమే అన్నారు. మానవ మనుగుడికే ముప్పు వాటిల్లేల పర్యావరణాన్ని కొన్ని చర్యలు దెబ్బతిస్తున్నాయని, దీని కారణంగా అనేక మొక్కలు, జంతువులు అంతరించి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్లీనింగ్ కార్యక్రమం ఒక్కరోజుతో పరిమితం కాకుండా ప్రతిరోజు నిర్వహించాలన్నారు. తద్వారా చెత్తను శుభ్రపరచడం, తరలించడానికి అయ్యే ఖర్చులు కూడా చాలా తగ్గుతాయని స్పష్టం చేశారు. సముద్ర గర్భం రత్నగర్భంగా అభివర్ణిస్తూ ఎన్నో ఖనిజ సంపదలకు నిలయంగా ఉంటుందని, ఇటువంటి సంపదను రసాయనాలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో తీవ్రనష్టం కలిగిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలో ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేసుకుంటున్నామని, దీనిలో భాగంగా నేను చెత్తను సేకరించడానికి ప్లాస్టిక్ బిన్ లకు బదులుగా మేదర తట్టలను, గోనే సంచులను వినియోగించడం జరిగిందన్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని మానివేయడం, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించడం, స్థిరమైన ఆహార అలవాట్లను ఆరోగ్యకరమైన జీవనశైలని అవలంబించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పకృతితో సామరస్యంగా జీవించాలని సేవా పర్వ్ - 2025 ప్రతిజ్ఞను అందరితో చేయించారు. సముద్ర తీర ప్రాంత సంరక్షణపై ప్రసంగించిన విద్యార్థిని చిరంజీవి లిఖితను అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సముద్ర తీర ప్రాంతం శుభ్రపరచడంలో ఉత్సాహంగా పాల్గొన్న పాఠశాలలకు, కళాశాలలకు, వివిధ శాఖలకు సర్టిఫికెట్లను అందజేశారు.తీరానికి హరిత రక్షణ కవచం జీవకోటికి అభయ హస్తంగా నిలిచే తాటి వనాలను పెంచే సంకల్పంతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సముద్రం తీరం వెంబడి తాటి విత్తనాలను నాటారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, జిల్లా నోడల్ అధికారి, భీమవరం డి ఎల్ డి ఓ వై.దోసి రెడ్డి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇ.వెంకటేశ్వర్లు, డిపిఓ ఎం.రామ్ నాథ్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, జిల్లా చేనేత అధికారి కె.అప్పారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డీఈవో ఇ.నారాయణ, జిల్లా టూరిజం అధికారి ఏ.వి అప్పారావు, నరసాపురం మున్సిపల్ కమిషనర్, ఎం.అంజయ్య, తహసిల్దార్, కె.రాజ్ కిషోర్, ఎంపీడీవో సి హెచ్ త్రిశూలపాని, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, మత్స్యకార సంక్షేమ సమితి ప్రతినిధులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థులు, ఎన్.సి.సి., ఎన్ఎస్ఎస్ క్యాడేట్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక కమిటీలు, లోకల్ బాడీస్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదవాడికి మెరుగైన వైద్య సేవలందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**122 మందికి సిఎం సహాయనిధి అందజేసిన మంత్రి కొలుసు పార్థసారధి**



**నూజివీడు,మేజర్న్యూస్ :** స్థానిక శ్రీనివాస సెంటర్లో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 122 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కోటి రూపాయలు విలువైన చెక్కులను, 104 మంది కల్లుగీత కార్మికులకు కొత్త కార్డులను రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పంపిణీ చేశారు.ఈసందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్య సేవలందించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ఏ పేదవాడు తనకి అన్యాయం జరిగిందని బాధపడే పరిస్థితి రాకుండా వారిలో ధైర్యం నింపడమే తన లక్ష్యమన్నారు. గత 15 నెలల కాలంలో నియోజకవర్గంలో పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 6 కోట్ల రూపాయలను అందించామని,వారి వైద్యం ఖర్చు దృష్టిలో ఉంచుకుని ఒకొక్కరికి 2 లక్షల నుండి 8 లక్షల వరకు మంజూరు చేశామన్నారు. మరో 15 నుండి 20 కోట్ల రూపాయలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న వైద్య కళాశాలలు త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. వైద్యవిద్య పూర్తిచేసిన వైద్యవిద్యార్థులు అందుబాటులోకి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు పిపిపి విధానంలో చెప్పడం కారణంగా ఫీజులు, అడ్మిషన్ కోటా నిబంధనల ప్రకారమే జరుగుతుందని, దీంట్లో ఎటువంటి మార్పు ఉందన్నారు.

అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న నిర్మాణాలను 27 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపడుతున్నామని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 25 కోట్ల రూపాయలతో డ్రైన్లు,సిసి రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. నూజివీడులో ఇన్డోర్ స్టేడియం ను పునర్నిర్మిస్తున్నామని, క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పట్టణంలో 65 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, మరో 5 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. జాతీయ స్థాయిలో సాగునీటి ప్రాజెక్టులపై సుప్రీం కోర్ట్ లో కేసులున్నాయని,వాటిలో చింతలపూడి ఎత్తిపోతల పథకం నకు సంబందించి కేసులున్నాయన్నారు. కేవలం 76 కోట్ల రూపాయలు పెనాల్టీతో పరిష్కారమయ్యే అంశాన్ని, గత ప్రభుత్వ సమయంలో నిర్లక్ష్యం కారణంగా సుప్రీం కోర్ట్ లో కేసు నమోదు అయ్యిందన్నారు. నూజివీడు నియోజకవర్గాన్ని ఉమ్మడి కృష్ణ జిల్లాలో విలీనంపై మంత్రుల సబ్ కమిటీ అధ్యయనం చేస్తోందని, ఎవరూ ఎటువంటి ఆందోళన చెందవద్దన్నని, ఈ విషయంలో కొందరు రాజకీయ దురుద్దేశ్యంతో బురద చల్లుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని,ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, పట్టణ, మండల నాయకులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

**ఏలూరు,మేజర్న్యూస్ :** అప్పులు తీర్చలేనేమోనన్ను భయంతో యువకుడు ఆత్మహత్యకు యత్నం ఈ ఘటన స్థానిక తంగేళ్లమూడి భారతి కాలనీలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.

మృతుడు కొమరి పార్థసారథి (25) అనే యువకుడు తాపీ పనులు చేస్తూ భార్యతో కలిసి జీవిస్తున్నాడు. బయటకు వెళ్లి ఇంటికి వచ్చి ఇంట్లో పై గదిలోకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏలూరు టూ టౌన్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అలంకారప్రాయంగా ముదినేపల్లి గృహనిర్మాణ శాఖ

**ఇంచార్జ్ ఏఇతో లబ్ధిదారుల అవస్థలు**
**తుప్పల్లో మారుమూల కార్యాలయం**
**ప్రభుత్వ కార్యాచరణ సమాచారం ఇవ్వని వైనం**



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ఎవరైనా లబ్ధిదారులు వెళ్లి ఇల్లు నిర్మాణం చేసుకుంటాం ప్రభుత్వం ఎంత ఇస్తుంది స్కీం నిబంధనలను అడిగితే సిబ్బంది చెప్పే జవాబు మాకు ఇంతవరకు పూర్తి సమాచారం లేదని చెప్పడంతో వారు అవాక్కుఅవుతున్నారు. వివిధ దశల్లో గతంలో నిర్మించిన ఇల్లు బిల్లులు కోసం చెప్పులరిగేలా తిరగడమే మినహా ఏం చేయాలో అర్థంకావడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ముదినేపల్లి గృహనిర్మాణ శాఖ పనితీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయం మారుమూల తుప్పల్లో ఉంటుందని అసలు కార్యాలయం ఉందో లేదో తెలియని పరిస్థితి మెయిన్ గేటు వద్ద నుండి మందిని అడిగి అనుమానంగా చేరుకోవాల్సి వస్తుంది.
ఇంచార్జ్ ఏఇతో అవస్థలు ..సార్ ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితి నెలకొందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇంచార్జ్ అధికారి కావడంతో స్థానికంగా కష్టతరంగా ఉందని గృహ నిర్మాణంలో పూర్తి సమాచారం ఇవ్వడం సిబ్బంది చొరవచూపడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గృహనిర్మాణ శాఖ మండలంలో కొత్తగా మంజూరైన ఇండ్లు ఎలా అర్జీలు చేసుకోవాలి , ప్రభుత్వం ఎంత ఇస్తుందని తదితర వివరాలు చెప్పే నాథుడే లేరని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ లక్ష్యానికి తగినంత సమాచార సహకారం కొరవడిందన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పూర్తిస్థాయి ఏఇని ఏర్పాటుచేసి కార్యాలయాన్ని రహదారి పక్కన ఏర్పాటు చేసి ప్రభుత్వం ఇస్తున్న పథకాలు లబ్ధి పొందేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమం





**కుకునూర్. మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతినెల మూడవ శనివారం నిర్వహించబో ఏ స్వచ్ఛభారత్‌లో భాగంగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమం శనివారం నాడు మండల కేంద్రంలోని 15 గ్రామ పంచాయతీలలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎంపీడీవో నరసిం హారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛత వైపు ఒక అడుగు ముందుకు వేయాలని అలాగే వారి ఇంటి తోపాటు వారి పరిసరాలను గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను రోడ్లపై పడవేయకుండా తడి పొడి చెత్తను వేరు చేసి గ్రీన్ అంబాసిడర్‌కు ఇవ్వా లని అలాగే మన చుట్టూ ప్రతి ఒక్కరు ఒక చెట్టును పెంచాలని రాబోయే తరానికి మంచి వాతావరణాన్ని అందించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఈ వీరస్వామి సర్పంచ్ రాజులు ఎం ఆర్ సి రమేష్ టిడిపి సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ వైఎస్ఆర్సిపి నాయకులు రాయి సత్యనారాయణ సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి నాగ దుర్గ డిఆర్ఓ కేసరి టిడిపి నాయకుడు శివయ్య తదితరులుడి పాల్గొన్నారు.

# దేశాలన్నీ శాంతిని కోరుకోవాలి

**: లయన్ డాక్టర్ రంగరాజు**





**ఉండి,మేజర్‌న్యూస్ :** దేశాలన్ని శాంతియుతంగా ఉండాలని ప్రపంచ శాంతిని అన్నీ దేశాలు కోరుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ గాదిరాజు రంగరాజు అన్నారు. శనివారం ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవం ఉండి జడ్పీ హైస్కూల్లో జరిపారు.క్లబ్ అడ్మినిస్ట్రేటర్ రుద్రరాజు నరసరాజు మాట్లాడుతూ అహింస విడనాడి శాంతియుతంగా ఉండాలని హితవు పలికారు. ముదునూరి శివరామరాజు, గొట్టుముక్కల రాము, పెన్మెత్స రంగ ప్రసాదరాజు పెన్మెత్స వెంకట జగనాధారాజు, భూపతిరాజు, హరనాథరాజు, హెడ్ మాస్టర్ ఏలూరుపాటి రామలక్ష్మి, లక్ష్మీదేవి, పద్మ, విద్యార్థులు తదితరులు, పాల్గొన్నారు.

# ప్రపంచానికి అంబికా దర్బార్ బత్తిని పరిచయం చేసిన 'ఆలపాటి'





**ఏలూరు,మేజర్‌న్యూస్:** అంబికా సంస్థలు,హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబికా సంస్థల వ్యవస్థాపకులు దివ్యశ్రీ ఆలపాటి రామచంద్రరావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20, 21 తేదీల్లో ఏలూరు వై యం హెచ్ ఎ హాలులో రెండు రోజులు పాటు నిర్వహిస్తూ ఆలపాటి రామచంద్రరావు సాహిత్య సంగీత మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.
ముందుగా ఈ కార్యక్రమాలను అంబికా సంస్థల అధినేత అంబికా కృష్ణ,ఉషా గ్రూప్ సంస్థలు చైర్మన్ డాక్టర్ వివి బాలకృష్ణారావు, వైఎంహెచ్ఏ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వర రావు ప్రధాన కార్యదర్శి కెవి సత్యనారాయణ,కార్యనిర్వహక కమిటీ ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు జ్యోతి ప్రకాశంతో కార్యక్రమాలను ప్రారంభించి ప్రసంగించారు.అనంతరం ఆలపాటి రామచంద్రరావు చిత్రపటానికి పుష్పాలను సమర్పించి ఏలూరు నుంచి ప్రపంచానికి అంబికా దర్బార్ బత్తి పరిమళాన్ని పరిచయం చేసి వేలాది మందికి ఉపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి రామచంద్రరావు అని పేర్కొన్నారు. వారు అందించిన స్ఫూర్తితోనే వారి వారసులమైన మేము ముందుకెళుతూ సంగీత సాహిత్య నృత్య నాటక రంగస్థల కళా రంగాలను ప్రోత్సహిం చాలనని, తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుకోవాలనే అభిలాషతో రామ చంద్రరావు శతవసంతాల ఉత్సవాలలో భాగంగా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అంబికా కృష్ణ పేర్కొన్నారు.బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ నిర్వహణలో తిరుపతికి చెందిన ఉప్పలదడియం భరత్ శర్మ , ప్రముఖ సాహితీవేత్తల అనుసంధానంతో నిర్వహించిన అష్టావధానాన్ని రక్తి కట్టించారు. ఈ కార్యక్రమంలో అంబికా కుటుంబం సంస్థ సభ్యులు అంబికా ప్రసాద్, అంబికా రాజా ఉపాధ్యక్షులు ఎం.వి.వి.ఎస్ నాగేశ్వరరావు, వేమా కోటేశ్వరరావు, కార్యనిర్వాహక కమిటీఅధ్యక్షులు యిరదల ముద్దుకృష్ణ కార్యనిర్వావాహక కమిటీ ఉపాధ్యక్షులు ఎల్ వెంకటేశ్వరరావు (ఎల్విఆర్). కోశాధికారి శ్రీ కానాల బాల వెంకట రమేష్,మేనేజ్మెంట్ కమిటీ సహాయ కార్యదర్శి డాక్టర్ గుడిపాటి లలితా శర్మ,సహాయ కార్యదర్శి బొప్పన వెంకటరాజా, సభ్యులు బంకా ప్రసాద్, పిలగల కొండలరావు,ఏ పార్వతి రామచంద్రన్,కే హేమంత్ కుమార్,కొమ్మన వెంకటరమణ (కొండబాబు), పెదపాటి రామకృష్ణ శ్రీ ఎం సూర్యనారాయణ యాదవ్ శలా మాణిక్యాలరావు (రాజబాబు) శ్రీ ఎంవి రవీంద్ర,మారం హనుమంతరావు, డి హేమ సుందర్,బంకా పోతురాజు జిల్లెల్లముడి వరప్రసాదరావు,పి. పురుషోత్తం,ఏ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం





**ఏలూరు రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని మానూరు శివారు గ్రామంలో ఉన్న సెవెంత్ డే మిషిన్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ వై నోవా, సంఘ పెద్దలు తులిమిల్లి. మంగయ్య, పేరం. సంసోను, నిర్మియా, పేరం రాము శిరీష ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు.పాస్టర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు తేర ప్రసాద్ గురించి మానూరు ఆణిముత్యం అని కొనియాడారు. అలాగే మాదేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుంకర వెంకటలక్ష్మి , కే భీమయ్య, కనమాల ఫ్రాన్సిస్, డి.రవికుమార్, సీనియర్ ఉపాధ్యాయులు టి.ఆ షేయ, నాగ తోట సునంద కుమారి, తలాడ అరుణ, గగ్గు లోతు. మోహన్, అవార్డు గ్రహీతలైన గరికి ముక్కు జోసెఫ్ తంబి, తేరా ప్రసాద్, కే రమాదేవిని ఘనంగా సన్మానించారు.

## పెదవాగు ప్రాజెక్టు పునః నిర్మాణం చేపట్టాలి



**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** పెదవాగు ఉదృతి వలన 2024 సం.లో గండి ఏర్పడటంతో వరద నీరు వృధాగా దిగువకు ప్రవహిస్తోందని,పెదవాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని సిపిఐ ఎంఎల్ ప్రజపందా ఆధ్వర్యంలో శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ ప్రాజెక్టు తెగిపోయి ఏడాది గడిచినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన రైతులకు సాగు నీటి కష్టాలు నెలకొన్నాయని పేర్కొన్నారు.ప్రాజెక్టు తెగిన సమయంలో రామవరం,మేడిపల్లి గ్రామ పంచాయతీలలో తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు.ఆర్థికంగా నష్టపోయిన వరద బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తామని రాష్ట్ర మంత్రులు హామీ ఇచ్చి మర్చిపోయారని ఆరోపించారు.ప్రాజెక్టు ఆయకట్టు దిగువన 90 శాతం గిరిజన రైతుల పంట భూములకు సాగునీరు కరువైందని ప్రభుత్వం వెంటనే స్పందించి పెద వాగు పునఃనిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సదస్సు లో జిల్లా నాయకులు ముత్యాల రావు,ఎంపీటీసీ తుర్రం తమ్మయ్య,సర్పంచ్ కట్టం రత్తమ్మ,రాంబాబు,మున్నీ,రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఖండవల్లి సత్యనారాయణ రాజ్యలక్ష్మి అకాల మరణానికి చింతిస్తూ ఆత్మీయ పలకరింపు



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**ఇటీవల స్వర్గస్థులయినా ఖండవల్లి సత్యనారాయణ రాజ్యలక్ష్మి అకాల మరణానికి చింతిస్తూ మానవత ఆత్మీయ సహకార కమిటీ సభ్యులు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖండవల్లి రాజ్యలక్ష్మి కుమారుడు ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, వారు అమెరికా లో ఉండి పుట్టిన ఊరికి సేవ చేయాలన్న దృక్పథం తో ఎన్నో కార్యక్రమాలు చేసి వున్నారు, సేవ తర్పరులు అయిన కిషోర్ కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ప్రసాధించాలని కోరారు. జిల్లా కన్వీనర్ కొత్త సత్యనారాయణ మూర్తి మండల చైర్మన్ కడలి సుబ్రహ్మణ్యం, మండల ప్రెసిడెంట్ శీరం విశ్వనాథం,కో చైర్మన్ పడాల జగన్నాధరెడ్డి, కొనాల నర్సిరెడ్డి మానవతా సభ్యులు పాల్గొన్నారు.